



## అతి తెలివి

నేను దుర్గారావు, జగన్నాథం మిత్రులం. మాలో దుర్గారావు తెలివైనవాడు. జగన్నాథంకూడా అంతే! కానివీడు తన తెలివి తేటలను సద్వినియోగంగా ఖర్చు చేయకుండా అతితెలివిగా ఉపయోగించి, బోల్తాపడ్తాడు.

ఆ రోజు మేము, ముగ్గురం షికారుగా శివాలయానికి పయనమయి వెళ్లాం.

ఆలయం అరుగు మీద కూర్చుని మాట్లాడుకొంటున్నాం. జగన్నాథం బాతాకానికి వస్తే! ఒకంతట విడిచి పెట్టే ఘటంకాదు.

హటాత్తుగా! జగన్నాథం ఎదురుగా వున్న జామిచెట్టువైపు దృష్టి మరల్చి చేతితో రెండు జామిపళ్లను చూపాడు.

దుర్గారావుకు బాల్యమునుండి చెట్లు ప్రాకడమంటే ఉగ్గుతో పోసిన విద్య. నిమిషంలో రెండుపళ్లను కోసాడు. ఒరే! ఉన్నవి మూడైనా కావు వెధవపళ్లు రెండెలభించాయి అన్నాను నేను. దుర్గారావు న్యాయంగా మూడుభాగాలు వెయ్యటానికి జేబునుండి చాకు తీసాడు. యింతలో జగన్నాథం ఒరే! యీపళ్లను మూడు చేస్తాను అన్నాడు. దుర్గారావు వాడికి రెండుపళ్లను అందించాడు. జగన్నాథం పళ్లను తీసికొని తన అతి తెలివిని వినియోగించి ఒరే! ఫ్రెండ్స్, ఇది ఒకటవపండు. ఇది రెండవపండు. ఒకటి రెండు కలిసి మూడు అన్నాడు. వాడియుక్తికి నేను సంతోషిస్తుండగా దుర్గారావు వాడి తెలివితేటలను సవాల్ చేస్తూ యిలా అన్నాడు. ఓరే! జగన్నాథం నీవుచెప్పిన ఒకటవ పండుయిలా, తే! అంటూ దానిని, తీసుకొని నాకు యిచ్చివేశాడు. దానిని, నేను చల్లగా ఆరగించాను. తరువాత దుర్గారావు—రెండో పండునికూడా తీసుకొని వాడు తినేసి గుప్ చిప్‌గా ఊరుకున్నాడు. జగన్నాథం వాడి అన్యాయం సహించలేక ఒరే! వెధవలు, రెండూ మీరే మింగేరు. మరి నా భాగం ఏదిరా? అన్నాడు కసిగా! ఒరే! జగన్నాథం నీ వద్దవున్న మూడవ పండు తినేయరా! అన్నాడు దుర్గారావు. యుక్తిమాటలను చూచి నేను కడుపు చెక్కలయ్యేట్టు నవ్వేను. జగన్నాథం మొఖం కాంతిలేని "యెలక్ట్రిక్ లేంప్" లా అయింది.

పొన్నగంటి సూర్యనారాయణ.

* * *

## పతితమూర్తి

'ఎవ్వరునువ్వు?'

'.................'

'ఎవరవంటే మాట్లాడవేం?'

ఈసారి చిన్నమూలుగు వినిపించింది. తిరిగి ప్రశ్నించేను.

'ఒంటరిగా-అర్ధరాత్రి యీమూల ఏంచేస్తున్నావ్?'

......అటునుండి గాఢమైన నిట్టూర్పు సెగలుద్భవించుతున్నై. గట్టిగా వూపిరి పీల్చుతున్నట్టు వింతశబ్దం-ఆశబ్దంలో ఏవో బుసబుసలు-నక్షత్రాల గ్రుడ్డి క్రాంతిలో ఆ మూలుగుతూన్నది ఒక మానవాకృతిగా గుర్తించి-మరో రెండడుగులు ముందుకి వేశాను.

ఆ ఆకృతి నుండి బరువుగా వచ్చిన గాజుల శబ్దం వల్ల స్త్రీమూర్తిగా భావించి ఆశ్చర్యమూ ఆతృతా సూచించిన కంఠతో మళ్లీ పైవిధంగానే ప్రశ్నించాను.

బాధగా బరువుగా లేచి కూర్చొని, నావంక చూచి మళ్లీకూలబడింది పాపం ఆమె ఏదో అనంతా వేదనా వేదనతో, కృంగి కృశించి పోయినట్లు వ్యక్తమవుతూంది.

మెల్లగా సమీపంగా కూర్చున్నాను. యీ సారి ముఖం ఎత్తి నావేపు బాధగా జాలిగా చూచింది. ఆమె రెండునేత్రాలు ఒక్కసారి వెలిగి, దివ్యకాంతుల్ని వెదజల్లి ఆరిపోయినట్టుగా తోచింది. బలవంతంగా రెండు మూడు అశ్రుబిందువులు, పాలిపోయిన ఆమె పలుచని చెక్కిళ్ల మీద నుండి మెరుస్తూ దిగజారుతున్నై.

తనకున్న శక్తినంతట్నీ కూడ దీసికొని—

బాబూ! యీ లోకంలోని పురుషుల పశుకామానికి — స్వార్థానికి బలయి